


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 30-06-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 242 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఏపీ రాజకీయ చిత్రపటంపై వైకాపా ప్లీనరీ తనదైన ముద్ర వేస్తుంది

### ఎంపీ విజయసాయిరెడ్డి





గుంటూరు: వచ్చే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో వైకాపా విజయం సాధిస్తుందని.. అందుకు అవసరమైన కార్యాచరణపై ప్లీనరీలో చర్చిస్తామని ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లాలో పార్టీ ప్లీనరీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి విజయసాయి పరిశీలించారు. ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం విజయసాయి మాట్లాడుతూ.. "జులై 8, 9 తేదీల్లో ఘనంగా ప్లీనరీ నిర్వహిస్తున్నాం. ఇతర పార్టీల కంటే భిన్నంగా ఏర్పాట్లు చేస్తున్నాం. గత ప్లీనరీలో నవరత్నాలను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చాం. ఈసారి మరిన్ని మెరుగైన కార్యక్రమాలను చేపట్టి తిరిగి అధికారంలోకి వస్తాం. ప్లీనరీకి వచ్చే నాయకులను స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ఆహ్వానిస్తారు. పార్టీ గౌరవ అధ్యక్షురాలు హోదాలో విజయమ్మ ప్లీనరీలో పాల్గొంటారు. ఏపీ రాజకీయ చిత్రపటంపై వైకాపా ప్లీనరీ తనదైన ముద్ర వేస్తుంది. భవిష్యత్ కార్యాచరణపై సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారు. పాలనలో సామాజిక విప్లవం తీసుకొచ్చిన ఏకైక నాయకుడిగా జగన్ చిరస్థాయిగా నిలుస్తారు" అని పేర్కొన్నారు.

## ఎంపీ రఘురామపై సీఐడీ విచారణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

అమరావతి: ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై సీఐడీ విచారణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నందున రఘురామపై సీఐడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ కేసు కొట్టేయాలన్న రఘురామ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. రఘురామకృష్ణంరాజు సీఐడీ విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది. హైదరాబాద్‌లోని దిల్‌కుష్ గెస్ట్‌హౌస్‌లో సీఐడీ విచారణకు హైకోర్టు అనుమతి ఇచ్చింది.

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు మోగిన నగారా..



దిల్లీ: తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఖరారు చేసింది. ఆగస్టు 6న (శనివారం) ఎన్నిక నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అదే రోజున ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపింది. జులై 17 నామినేషన్ దాఖలుకు చివరి తేదీగా పేర్కొంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదవీకాలం ఆగస్టు 10తో ముగియనుంది.ఉప రాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. 233 మంది రాజ్యసభ సభ్యులతో పాటు 12 మంది నామినేటెడ్ సభ్యులు, 543 మంది లోక్?సభ ఎంపీలతో కలుపుకొని మొత్తం 788మంది ఈ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకొని ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

**ముఖ్యమైన తేదీలు :**

**-ఉప రాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ - జులై 5, 2022**
**- నామినేషన్లకు చివరి తేదీ- జులై 19**
**- నామినేషన్ల పరిశీలన- జులై 20**
**- నామినేషన్ల ఉపసంహరణకు గడువు- జులై 22**
**- ఎన్నిక తేదీ- ఆగస్టు 6 (ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు)**
**- ఫలితం- పోలింగ్ ముగిసిన రోజే వెల్లడి కానుంది.**

కాగా.. తదుపరి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అధికార, విపక్ష పార్టీలు ఎవరిని బరిలో దించుతాయనే దానిపై ఊహాగానాలు అప్పుడే మొదలయ్యాయి. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఓబీసీ, జనరల్ కేటగిరీకి చెందిన మహిళను బరిలోకి దించుతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు దక్షిణాది నుంచి కూడా అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఉపరాష్ట్రపతి పదవిని మహిళలు చేపట్టకపోవడం గమనార్హం. తాజాగా రాష్ట్రపతి అభ్యర్థిగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది ముర్మును ఎంపిక చేసిన ఎన్డీయే.. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఎవరిని తమ అభ్యర్థిగా బరిలోకి దించుతుందో చూడాలి.

## ప్రజలు ఆడిటోరియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గాజువాక, సమత నగర్ నందు VMRDA వారిచే 1.56 ఎకరాలలో రూ 225 లక్షల వ్యయంతో నిర్మించబడ్డ ఓపెన్ ఆడిటోరియంను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ప్రారంబించారు. మంగళవారం ఉదయం గాజువాక, సమత నగర్ నందు జిల్లా కలెక్టర్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ డా.ఎ. మల్లికార్జున, VMRDA ఛైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల తో కలసి ఓపెన్ ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఓపెన్ ఆడిటోరియం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాకలక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడతూ స్థానిక ప్రజలు ఆడిటోరియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వివాహలకు, పుట్టినరోజు వేడుకలకు మరియు ఇతర కార్యక్రమాలకు ఆడిటోరియం ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. వి.ఎం .ఆర్.డి.ఎ. ఛైర్ పర్సన్

తరువాయి 2లో..

## జులై 1 నుంచి దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం..

### ప్రకటన జారీ చేసిన కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ



దిల్లీ: ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్ వస్తువులపై దేశవ్యాప్తంగా జులై 1 నుంచి నిషేధం అమలులోకి రానున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు సంబంధించి పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నోటీఫై చేసింది. ముఖ్యంగా తక్కువ పరిమాణం కలిగిన ఒకేసారి వాడిపారేసే ప్లాస్టిక్ వస్తువులను తయారు చేయడం, దిగుమతి చేసుకోవడం, నిల్వ ఉంచుకోవడం, సరఫరా, అమ్మకంతోపాటు వినియోగాన్ని కూడా పూర్తిగా నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి నిషేధిత జాబితాలో ఏయే వస్తువులు ఉన్నాయో తెలియజేస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది.

**నిషేధిత జాబితాలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు..**

- ఇయర్‌బడ్స్ - బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్ - ప్లాస్టిక్ జెండాలు - క్యాండీ స్టిక్స్-పిప్పరమెంట్లకు వాడే ప్లాస్టిక్ పుల్లలు - ఐస్‌క్రీమ్ పుల్లలు - అలంకరణ కోసం వాడే థర్మోకోల్

-ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులతోపాటు ప్లాస్టిక్ గ్లాసులు, ఫోర్క్‌లు, కత్తులు, స్పూన్లు, స్ట్రాలు..


- వేడి పదార్థాలు, స్వీట్ బాక్సుల ప్యాకింగ్‌కు వాడే పల్చటి ప్లాస్టిక్ - ఆహ్వాన పత్రాలు - సిగరెట్ ప్యాకెట్లు -100 మైక్రాన్లలోపు ఉండే ప్లాస్టిక్ లేదా పీవీసీ బ్యానర్లు - ద్రవ పదార్థాలను కలిపేందుకు వాడే పుల్లలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

తరువాయి 2లో..

## తప్పుడు నిర్ణయాలతో పోలవరం నిర్మాణంలో జాప్యం

### - షెకావత్‌కు చంద్రబాబు లేఖ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెదేపా అదినేత చంద్రబాబు మండిపడ్డారు. ఈ మేరకు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు చంద్రబాబు లేఖ రాశారు. వైకాపా ఏకపక్ష

తరువాయి 2లో..




## వాయు కాలుష్యంపై అవలంభిస్తున్న పనులపై సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వాయు కాలుష్యంపై అవలంబిస్తున్న పనులపై కేంద్ర వాతావరణ మంత్రిత్వ శాఖ బుధవారం నిర్వహించిన సమీక్షలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమీక్షలో భారతదేశంలో 10 లక్షల జనాభాతో ఉన్న నగరాలలో పర్యావరణ పరంగా కాలుష్యం విపరీతంగా పెరిగి పోతుందని, దానిని తగ్గించేందుకు తీసుకున్న చర్యలపై క్షుణ్ణంగా చర్చించారు. నగరాలు 15వ ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్‌ల కింద వాయు నాణ్యత మెరుగుదల పనుల యొక్క వారి సమాచార స్థితిని మరియు 15వ ఫైనాన్స్ కమీషన్ కింద నిధుల కోసం వారి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, నగర పాలక సంస్థల్లోని ప్రాజెక్ట్ లు/స్కీమ్‌ల కలయిక, భాగస్వామ్యాలు మొదలైన అంశములపైన సూక్ష్మ స్థాయి ప్రణాళికను తయారు చేసి ఆమోదం పొందిన తరువాత "ప్రాణ" వెబ్ సైట్ నందు పొందుపరచు విషయమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ విశాఖ నగరంలో వాయు, శబ్ద, కాలుష్యాన్ని

తరువాయి 2లో..

# ఇతర ప్రాంతాల నుండి వచ్చే రైతులు ప్లాస్టిక్ లేకుండా నిరోధించండి

రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కు జివిఎంసి కమిషనర్ ఆదేశం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గ్రామీణ ప్రాంతాల నుండి కూరగాయలు తీసుకువచ్చే రైతులు ప్లాస్టిక్ బ్యాగులు తీసుకురాకుండా నిరోధించవలసిన బాధ్యత రైతు బజార్ల ఎస్టేట్ ఆఫీసర్లుదేనని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఆయన సీతమ్మధార రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైతులు అవగాహన రాహిత్యం వలన ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని, వారికి అవగాహన కల్పించాలని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ను ఆదేశించారు. రైతులు, వినియోగదారులు ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, ప్రతి దుకాణం ముందు బహిరంగంగా ప్లాస్టిక్ నిరోధక స్టిక్కర్ అతికించాలని ముఖ్యంగా రైతులు ప్లాస్టిక్ కవర్ లో తెచ్చిన వినియోగదారులకు కాయగూరలు అమ్మరాదని సూచించారు. కొంతమంది వినియోగదారులు బజార్లకు ప్లాస్టిక్ సంచులు తేవడంతో గమనించిన కమిషనర్ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలిపి వారి వద్ద నుండి ప్లాస్టిక్ సంచులను తీసుకొని వారికి గుడ్డ సంచులను అందించారు. రైతు బజార్ లోనే చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, ఎసిపి వెంకటేశ్వర రావు, మలేరియా సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగు నీరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస : రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగునీరు అందించే బృహత్కర కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు సరుబుజ్జిలి మండలం రొట్టవలస పంచాయతీ పరిధిలోని అవతారాబాదు గ్రామంలో సుమారు 20.30 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి బుధవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు ఆ గ్రామంలో డ్రైనేజీ లేదని మరుగునీరు ఇళ్ల ముందు నిల్వ ఉండిపోతుందని తద్వారా రోగాలు వస్తున్నాయని గ్రామస్తులు స్పీకర్ తమ్మినేని ఫిర్యాదు చేశారు అధికారులు పిలిచి మరుగు కాలువలకు ప్రతిపాదన సిద్ధం చేయమని ఆదేశించారు ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఇంటింటికి మంచినీటి కార్యక్రమం పనులు ఊపందుకున్నాయని త్వరలో ప్రతి గడపకు త్రాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె వి జి సత్యనారాయణ, జడ్పీటీసీలు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శివానందమూర్తి, లావెటి అనిల్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్ర శేఖర్, స్థానిక సర్పంచ్ ముడడ్ల రమణ, స్థానిక నాయకులు హరీష్,వివిధ గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# జులై 1 నుంచి దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం..

ఇచ్చిన పిలుపు మేరకు ఒకేసారి వాడిపారేసే ప్లాస్టిక్‌ను నిషేధాన్ని అమలులోకి తెస్తున్నట్లు పర్యావరణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. పెట్రో కెమికల్ సంస్థలు కూడా ప్లాస్టిక్ ముడిసరకును వస్తువులను తయారుచేసే పరిశ్రమలకు సరఫరా చేయవద్దని ఉత్తర్వులు జారీచేసింది. ఏ వాణిజ్య సంస్థ తమ పరిధిలో ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్ ఉపయోగించరాదని షరతు విధిస్తూ స్థానిక సంస్థలు లైసెన్సులు జారీచేయాలని, ఒకవేళ ఎవరైనా ఉపయోగించినా, లేదంటే నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు విక్రయించినా వాటి లైసెన్సులు రద్దు చేయాలని స్థానిక సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. ప్లాస్టిక్ నిషేధం సమర్థంగా అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## తప్పుడు నిర్ణయాలతో పోలవరం నిర్మాణంలో జాప్యం

నిర్ణయాలతోనే ప్రాజెక్టుకు సాంకేతికంగా నష్టం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పోలవరం నిర్మాణం సత్వర పూర్తికి సహకరించాలని కోరారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పనులను మరో ఏజెన్సీకి అప్పగించారని విమర్శించారు. ఆకస్మికంగా పనుల నిలిపివేతతో కొత్త ఏజెన్సీ పనులను ప్రారంభించేందుకు 6 నెలల సమయం పట్టిందన్నారు. పనులు చేపట్టక పోవడంతో డయాఫ్రం వాల్ దెబ్బతిందని లేఖలో చంద్రబాబు వివరించారు.

## వాయు కాలుష్యంపై అవలంబిస్తున్న పనులపై సమీక్ష

తగ్గించేందుకు కమాండ్ ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, ముఖ్యంగా నగరంలో మొక్కలు పెంపకం, బ్యాటరీ వాహనాల వినియోగం, వ్యర్థాల నిర్వహణ, కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు, ఇప్పటికే నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని, కాలుష్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి నగరంలో కాలుష్యం పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజలు ఆడిటోరియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ సువిశాలమైన ఈ ప్రాంగణంలో పచ్చదనం పెంపునకు కూడా తగు చర్యలు తీసుకుంటామని, అయితే దీనిని కాపాడుకోవటంలో కాలనీ వాసులు బాధ్యతగా వ్యవహరించవలసి వుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి శ్రీమతి వరుదు కల్యాణి, DCMS ఛైర్పర్సన్ పల్లా చిన్నతల్లి, MRDA సూపరింటెండింగ్ ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్లు రమణమూర్తి, రామరాజు సహాయక ఇంజనీర్లు రవిశంకర్, శ్రీనివాస్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుతున్న టెన్నిస్ తార ఈ ఇషితా పట్నాయక్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలోని రేశపువాని పాలెం వాస్తవ్యులు జగ్గుమంత్రి సురేష్ మరియు అనూరాధ ల జ్యేష్ఠ పుత్రిక కుమారి ఇషితా పట్నాయక్ ఈ నెల 25-26 తేదీల్లో జరిగిన శాప్ (స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్) టెన్నిస్ స్టేట్ ఛాంపియన్షిప్స్ లో అండర్ -12 బాలికల విభాగం లో విశాఖ జిల్లా తరపు నుంచి పాల్గొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఛాంపియన్ గా అవతరించి అందరి అభినందనలు అందుకుంది. ప్రతిభా పాటవాలతో పాటు బాగా కష్ట పడే గుణమున్న ఇషిత, పదకొండేళ్ల ప్రాయంలో తొలి ప్రయత్నం లోనే ఈ ఘనత సాధించి విశాఖకి, తల్లి తండ్రులకి, కోచ్ లకి, చదువుతున్న బేతనీ స్కూల్ కు ప్రఖ్యాతి తెచ్చిందని, భవిష్యత్ లో ఇంకా బాగా రాణించి, చాలా పురోగతి సాధించి రాష్ట్రానికి, దేశానికి వన్నె తేవాలని అందరూ కోరుకుంటున్నారు.

ఈ పాప మధురవాడ లోని ఓ ప్రవైట్ గ్రౌండ్లో పెదనాన్న ప్రోద్బలంతో, సొంత ఖర్చులతో తయారు చేసుకున్న ఓ అకాడమీ లో ట్రైనింగ్ అవుతుందని, ఇప్పుడు దానిని ఇంకా చాలా డెవలప్ చేయవలసి వుందని, పాప తండ్రి సురేష్ తెలియ చేసారు.

ఆ అకాడమీ తో పాటుగా, విశాఖ టెన్నిస్ అకాడమీ లో కూడా ట్రైనింగ్ తీసుకున్నానని, పర్సనల్ కోచ్ సంతోష్ వారాది (సానియా మిర్జా టెన్నిస్ అకాడమి కోచ్), విశాఖ టెన్నిస్ అకాడమీ ఛీఫ్ కోచ్ కె. బాబ్జి (ఎన్ ఐ ఎస్ సర్టిఫైడ్ ), రెగ్యులర్ కోచ్ సతీష్, ఫిట్‌నెస్ కోచ్ విలియమ్స్ ల కృషి, ప్రోత్సాహం చాలా వున్నాయని, ఈ విజయం ఇచ్చిన స్ఫూర్తి తో ఇక నుంచి కష్టపడి, పట్టుదలతో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతానని చిరంజీవి ఇషిత తెలియజేసారు.

గవర్నమెంటు నుంచి మంచి సహాయ సదుపాయాలు చాలా ముఖ్యమని, కుటుంబ సభ్యుల ఆశీస్సులు, స్కూల్ మరియు కోచ్ ల సహకారం, అందరి నుంచి మద్దతు, అన్ని రకాల అండదండలు తన పురోగతికి చాలా అవసరం అని ఇషిత పేర్కొన్నారు.

ఈ అవకాశం ఇచ్చిన శాప్ కి, శాప్ నిర్వహణ కమిటీకి పేరు పేరునా తన ధన్యవాదాలు తెలియచేసారు. శాప్ వల్ల తన ప్రతిభ బయట ప్రపంచానికి తెలిసిందని, ఇది గర్వంగా వున్నా ఇది బాధ్యత అని, దీనిని సమర్థవంతంగా ముందుకి తీసుకు వెల్లగలిగే శక్తిని ఆ భగవంతుని నుంచి కోరుకుంటున్నానని తండ్రి జె. సురేష్ తెలియజేసారు.




# టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



మధురవాడ (విజయ భాను న్యూస్) : వైసిపి అరాచక పాలన తో ప్రజలు టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారు అని 6వ వార్డు అధ్యక్షుడు, విశాఖ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు బుధవారం 6వ వార్డు గాయత్రి నగర్ లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో భీమిలి నియోజకవర్గం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అబద్దాల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం రావడం ఖాయమని, అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు శఠగోపం పెట్టిందని విరుచుకుపడ్డారు. అనంతరం వార్డులలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి (కే వి ఆర్ క్యాటరింగ్స్ అధినేత) గరే గురునాథ్, బలరాం, సర్వ దేవుళ్ళు, పోతిన గిరి, రామకృష్ణ, ఖరీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాల నుండి వచ్చే రైతులు ప్లాస్టిక్ లేకుండా నిరోధించండి

రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కు జివిఎంసి కమిషనర్ ఆదేశం



**విశాఖపట్నం :** గ్రామీణ ప్రాంతాల నుండి కూరగాయలు తీసుకు వచ్చే రైతులు ప్లాస్టిక్ బ్యాగులు తీసుకురాకుండా నిరోధించ వలసిన బాధ్యత రైతు బజార్ల ఎస్టేట్ ఆఫీసర్లుదేనని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఆయన సీతమ్మధార రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైతులు అవగాహన రాహిత్యం వలన ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని, వారికి అవగాహన కల్పించాలని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ను ఆదేశించారు. రైతులు, వినియోగదారులు ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, ప్రతి దుకాణం ముందు బహిరంగంగా ప్లాస్టిక్ నిరోధక స్టిక్కర్ అతికించాలని ముఖ్యంగా రైతులు ప్లాస్టిక్ కవర్ లో తెచ్చిన వినియోగదారులకు కాయ గూరలు అమ్మరాదని సూచించారు. కొంతమంది వినియోగదారులు బజార్లకు ప్లాస్టిక్ సంచులు తేవడంతో గమనించిన కమిషనర్ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలిపి వారి వద్ద నుండి ప్లాస్టిక్ సంచులను తీసుకొని వారికి గుడ్డ సంచులను అందించారు. రైతు బజార్ లోనే చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, ఎసిపి వెంకటేశ్వర రావు, మలేరియా సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగు నీరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస** : రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగునీరు అందించే బృహత్కర కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు సరుబుజ్జిలి మండలం రొట్టవలస పంచాయతీ పరిధిలోని అవతారాబాదు గ్రామంలో సుమారు 20.30 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి బుధవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు ఆ గ్రామంలో డ్రైనేజీ లేదని మరుగునీరు ఇళ్ల ముందు నిల్వ ఉండిపోతుందని తద్వారా రోగాలు వస్తున్నాయని గ్రామస్తులు స్పీకర్ తమ్మినేని ఫిర్యాదు చేశారు అధికారులు పిలిచి మరుగు కాలువలకు ప్రతిపాదన సిద్ధం చేయమని ఆదేశించారు ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఇంటింటికి మంచినీటి కార్యక్రమం పనులు ఊపందుకున్నాయని త్వరలో ప్రతి గడపకు త్రాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె వి జి సత్యనారాయణ, జడ్పీటీసీలు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శివానందమూర్తి, లావెటి అనిల్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్ర శేఖర్, స్థానిక సర్పంచ్ ముడడ్ల రమణ, స్థానిక నాయకులు హరీష్,వివిధ గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# జూలై 2న న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయండి

### సెమినార్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్, న్యాయవాది బైపా అరుణ్ కుమార్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జూలై 2 న 'అంబేద్కర్ ఆశయాలు- న్యాయవాదుల పాత్ర' అనే అంశంపై జరిగే సెమినార్ ను న్యాయవాదులు, సంఘ సేవకులు, మేధావులు, అంబేద్క రీయులు,ఫూలేయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, సెమినార్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్,న్యాయవాది బైపా అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జూలై 2న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రామా టాకీస్ దగ్గర అంబేద్కర్ భవన్ లో జరిగే సెమినార్ లో అందరూ పాల్గొని తమ స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు ఐక్యతతో అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సెమినార్ లో రిటైర్డ్ విశాఖ జిల్లా జడ్జి వి జయసూర్య ముఖ్య అతిథిగాను, రిటైర్డ్ ఐఏఎస్ లు టి.గోపాల్ రావు,జి వెంకన్న, రిటైర్డ్ ఐపీఓఎస్ ఎం వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పి వెంకట రామకృష్ణ, జి ప్రకాష్ బాబు తదితరులు పాల్గొని ప్రసంగించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో న్యాయవాదులు సిహెచ్. రాంబాబు, ఐఎం అహ్మద్, కదిరి రాము, టి.వి రమణ,వాగుపల్లి చిన్నారావు, పైలా శ్రీనివాసరావు, కేవీఎన్ శశికళ,జి.సుబ్బారావు,టి.బోసుబాబు, ఎస్.మురళి కృష్ణ, బి.కృష్ణారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఉత్తరాంధ్ర జోన్ కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ గా పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్



ఆనందపురం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర జోన్ కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ గా పట్నాయకుని వెంకట వర ప్రసాదరావు ఈ నియామక పత్రాన్ని, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్, పాకల పాటి రవి రాజు వెల్లంకి పట్నాయక్, నివాసంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పి.వి.వి. ప్రసాదరావు, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా, బిజేపి ఆనందపురం మండల అధ్యక్షులుగా పనిచేశారు, ఆయన సేవలు గుర్తించి, ఉత్తరాంధ్ర, కిసాన్ మోర్చా జోనల్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్ మాట్లా డుతూ, బిజేపి పార్టీ లో సేవలందించినందుకు, ఉత్త రాంధ్రలో, ఈ అవకాశం కల్పించినందుకు, కిసాన్ మోర్చా, రాష్ట్ర అధ్యక్షులు,వంగల శశిభూషణ్ రెడ్డి కి, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్, పాకల పాటి రవి రాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, రామకృష్ణకి, హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## స్టేట్ కళింగ వైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ సకలాభక్తుల ప్రసాదరావు ఆధ్వర్యంలో


# వైశ్యరాజు గోవిందరావుకు చిరు సత్కారం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అక్కయ్యపాలెం శ్రీ కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్య సంఘం సభ్యులు, ప్రస్తుత మా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు వైశ్యరాజు గోవిందరావు ఏపీ స్టేట్ టాక్స్ ప్రాక్టీషనర్స్ & కన్సల్టెంట్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్"గా కడప జిల్లాలో ప్రమాణ స్వీకారం చేసి విశాఖపట్నం విచ్చేసిన శు భ సందర్భంగా అక్కయ్యపాలెంలో ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన మా కార్యవర్గ కమిటీ...

గౌరవ అధ్యక్షులు-భరాటం జగన్నాథ గుప్తా, అధ్యక్షులు మరియు స్టేట్ కళింగ వైశ్య కార్పోరేషన్ డైరెక్టర్- సకలా భక్తుల ప్రసాదరావు, ఆర్గ నైసింగ్ సెక్రటరీ-మోనింగి సుందరరావు జాయింట్ సెక్రటరీ-కొంచాడ మనోజ్ చక్రవర్తి, కోశాధికారి-తంగుడు వెంకటరావు, ముఖ్య సలహాదారు-తంగుడు సోంబాబు, జామి రామారావు, నారాయణశెట్టి సోమేశ్వర్రావు, వడ్డి తిరుపతిరావు, భరాటం కామేశ్వరరావు, మోనింగి సాయిరాజు, పొట్నూరు చిన వెంకట గోవిందరాజు. మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లపట్టాల పంపిణీతో పేదల కళ్లల్లో వెలుగులు




గాజువాక (విజయభాను న్యూస్): ప్రతి పేదవానికి ఒక్క సొంత ఇల్లు ఉండాలన్నదే సియం జగన్మోహన్ రెడ్డి లక్ష్మని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 74 వ వార్డు పరిధి దల్లివానిపాలెం సచివాలయం ప్రాంగణంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల పంపిణి చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని ఆయన చేతులమీదుగా లబ్ధిదారులకు పట్టాలందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది నిరుపేదలకు సొంతిల్లు కూడా లేక అవస్థలు పడుతున్న వారి కష్టాలను చూసి చలించిపోయి రాష్ట్రంలో ప్రతి పేదవారికి ఒక సొంతిల్లు ఉండాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని హంగులతో ఇల్లు ను నిర్మించి పట్టాలను కూడా అందజేయడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటల చెప్పే నాయకుడు కాదని చేతలు చెప్పే నాయకుడని పేదలకు ఇల్ల పట్టాలు, ఖాళీస్థలాల హామీపత్రాలను లబ్ధిదారులకు అందజేసి మరొక్కసారి ఋజువు చేశారని అన్నారు. కార్పొరేటర్ వంశీరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న అధరణను చూసి ఓర్వలేని చంద్రబాబు కోర్టులను ఆశ్రయించి సంక్షేమ పథకాల అమలుకు అడ్డుగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఓ సూర్యనారాయణ, శానటరీ ఇన్సపెక్టర్ సీతారాం, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ పెద్దలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ మరియు ఇతర బ్యాంకుల అధికారులతో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు సమీక్షా సమావేశం





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సిరిపురం లోని ఎస్‌బిఐ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బ్యాంకు హాల్ నందు ఉమ్మడి ఉత్తరాంధ్ర లీడ్ బ్యాంకు ఎస్‌బిఐ మరియు ఇతర బ్యాంకుల అధికారులతో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ముద్ర లోన్ పథకం, ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా రాష్ట్రంలో వీధి వర్తకులకు ఆర్థిక స్వావలంబన కల్పించడం జరిగిందని, వారందరికీ 50 వేల వరకు రుణ సదుపాయం పొందేందుకు వెసులుబాటు కలిగిందని అన్నారు.

అలాగే ఇతర పథకాలైన ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు స్టాండప్ ఇండియా స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మరియు మహిళలు వ్యాపారసంస్థలు స్థాపించుకొనేందుకు కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. వీటన్నిటినీ లబ్దిదారులకు పూర్తి పారదర్శకత తో వీలైనన్ని ఎక్కువ మందిని బ్యాంకు లు అందించాలని, ఈ విషయం లో అన్ని బ్యాంకుల అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే నిన్న ఫిషింగ్ హార్బర్ ను తాను స్వయంగా సందర్శించి, అక్కడి మత్స్యకారులతో చర్చించి వారి సమస్యలను తెలుసు కున్నానని వాటి పరిష్కారానికి వెంటనే కృషి చేస్తాననీ అన్నారు. ప్రధానంగా మత్స్యకారులకు మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డులను పొందేందుకు బ్యాంకు అధికారులతో మాట్లాడి వారికి పెద్ద స్థాయిలో కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు కృషి చేస్తానని, అదేవిధంగా ఈ ప్రాంతంలో పద్మశాలి సామజిక వర్గానికి చెందిన టైలర్ లు సుమారు పదివేల మంది వరకు ఉన్నారని వారందరికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్ర లోన్ వంటి ఋణ సదుపాయం కల్పించి వారి జీవనోపాధికి సహకరించవలసినదిగా బ్యాంకింగ్ అధికారులను కోరడం జరిగిందని, దానికి బ్యాంకు అధికారులు సానుకూలంగా స్పందించారని అన్నారు. కేంద్ర పథకాలన్నీ ఈ ప్రాంతంలో చక్కగా అమలవు తున్నాయని, వాటిని ఇంకా ముందుకు తీసుకుని వెళ్లి నూటికి నూరు శాతం అర్హులైన లబ్ధిదారులకు రుణాలను అందేలా చర్యలు చేపడతామని బ్యాంకింగ్ అధికారులు తెలిపారని, విశాఖ జిల్లాను కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఒక మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. మరల నాలుగైదు నెలల తరువాత బ్యాంకు అధికారులతో మరొక సమీక్ష సమావేశం నిర్వహించి కేంద్ర పథకాల గురించి చర్చిస్తానని అన్నారు.


# టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : టీటీడి చైర్మన్ విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆధార్ ప్రత్యేక డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్ధార్ వెంకట వరప్రసాద్




అనంతగిరి (విజయభాను న్యూస్) : ఆధార్ ప్రత్యేక డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలని తాహసీల్దార్ వెంకట వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గల ఆధార్ కేంద్రాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. 3 నుంచి 5, 5 నుంచి 15 ఏళ్ళ చిన్నారులకు ఆధార్ నమోదు చేసుకొనేందుకు ఆధార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నారని, చిన్నారుల తల్లిదండ్రులు గమనించి, ఆధార్ కార్డులు సవరణ, చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశం చిన్నారులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్, వీఆర్వో సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతులు మీదగా చెత్తబుట్టలు పంపిణీ



పరవాడ (విజయభాను న్యూస్) : దేశపాత్రునిపాలెం 1, 2,సచివాలయాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఇంటికి మూడు చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి ,మరియు ప్రమాదకరమైన చెత్త లను వేరు చేసి చెత్త కలెక్ట్ చేసే ఆటో నకు చెత్త .ఇవ్వాల్సిందిగా కోరారు .అలాగే తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని ఎవరూ ప్లాస్టిక్ వాడకుండా మాంసం దుకాణాలకు వెళ్లేటప్పుడు స్టీల్ బాక్స్ లు మరియు షాపులకు వెళ్లేటప్పుడు సంచులు, నార సంచులు వాడు కోవాలని ఆయన అన్నారు .తడి చెత్త ,చెత్త బండి కి ఇవ్వడం వలన పందుల నుంచి తప్పించుకోవచ్చని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రటరీలు ,గంగు నాయుడు ,కనకరాజు, సానిటరీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నమ్మివానిపాలెం లో చోరీ

భీమునిపట్నం : భీమిలి మండలం, నమ్మివానిపాలెం లో చోరీ జరిగినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలీ మండలం, నమ్మివానిపాలెం గ్రామంలో ఉంటున్న జీరు రమణ, పోలమ్మ ఈనెల 23 న తెల్లవారుజామున పనిమీద వేరే గ్రామానికి వెళ్ళారు. అదేరోజు వాళ్ళ అబ్బాయి వేరే ఫంక్షన్ కు వెళ్ళి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తలుపు విరిగి కనబడింది. దాంతో లోపలకి వెళ్లి చూసి తల్లితండ్రులుకు విషయం చెప్పారు. పోలమ్మ వచ్చి పై బీరువా తలుపు విరిగిపడడంతో అందులో చూడగా 3తులాల పుస్తెలతాడు,1/2 తులం అడుగులు,1/2 తులం చెవి దిద్దులు,7 బంగారం కాసులు, నగదు 15,500 పోయాయి. దాంతో పోలుస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయభాను సంపాదకీయం

## బతుకు చిత్రం

దేశంలో పెరుగుతున్న ధరలను చూస్తే... ఏం కొనేట్టు లేదు... తినేట్టు లేదు. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ- ఏది కొనాలన్నా... భయపడాల్సి వస్తోంది. ఇప్పుడు దీని సరసన నీరు కూడా చేరింది. పర్యావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు ఆహార పదార్థాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. 'ఆనందం అర్ణవమైతే/ అనురాగం అంబరమైతే/ అనురాగపు అంచులు చూస్తాం/ ఆనందపు లోతులు తీస్తాం" అంటారు మహాకవి శ్రీశ్రీ. ప్రతి మనిషీ అవధుల్లేని ఆనందంతోనే జీవించాలనుకుంటాడు. ఆ ఆనందం కూడా ఇప్పుడు కరువైంది. మనిషి ఎంత ఆనందంగా వున్నాడనేది కనీస జీవన ప్రమాణాలకు కొలమానం. ఐరాస రూపొందించిన 'సంతోష నివేదిక-2022'లో 146 దేశాలకు గాను, భారత్ 136వ స్థానంలో వుంది. 'పుట్టగనే లేమి తలుపు తట్టింది/ పస్తులు లేని రోజే ఉండదు/ పండుగ రోజైనా కడుపే నిండదు/ ఇంతేలే నిరుపేదల బ్రతుకులు/ అవి ఏనాడూ బాగుపడని అతుకులు' అంటాడు సినారె. భారీగా పెరిగిన జీవన వ్యయం... ఆనందాన్ని ఆవిరి చేస్తోందన్న వాస్తవాన్ని ఇది రుజువు చేస్తోంది. పేదరికం...ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తున్న సమస్య. ఇటీవల పేదరికం విస్తతంగా పెరిగిన దేశం భారత్. ఏళ్లు గడుస్తున్నా... పేదల బతుకు చిత్రం మాత్రం మారలేదు. చాలీచాలని ఆదాయం...హద్దు ఆపు లేకుండా పెరుగుతున్న ధరలతో పట్టణ ప్రజలు తమ జీవన వ్యయాన్ని తగ్గించుకొని జీవితాలను వెళ్లదీస్తున్నారు. పల్లెల్లో పరిస్థితి మరింత అధ్వానంగా వుంది. రోజుకు 2,250 కేలరీల ఆహారం తీసుకోలేని వారిని పేదలుగా ప్రభుత్వం గుర్తించింది. ఆ ప్రకారం చూస్తే... దేశంలో పౌష్టికాహారం అందని పేదలు కోట్లాది మంది ఉన్నట్లు నిర్ధారించవచ్చు. దేశంలో నానాటికి పెరుగుతున్న అధిక ధరల నేపథ్యంలో ప్రజలు కొనుగోళ్లు చేయలేకపోతున్నారు. పట్టణ ప్రజలు గత ఆరు నెలలుగా వస్త్రాలు, ఇంధనం, బయట ఆహారంపై వ్యయాలను తగ్గించుకుంటున్నారని గ్లోబల్ మార్కెట్ రీసెర్చ్ కంపెనీ 'యుగోవ్' తన సర్వేలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో పౌష్టికాహారం అనే మాటకే తావు లేదు. దీనికితోడు ఆహార కొరత కారణంగా రానున్న కాలంలో ప్రపంచ దేశాలు తీవ్ర ముప్పును ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐరాస హెచ్చరించింది. వాతావరణ మార్పులు, కరోనా మహమ్మారి, పెరుగుతున్న అసమానతలతో ఇప్పటికే కోట్ల మంది ప్రజలు ప్రభావితం అవుతున్నారు. 2022లో మరిన్ని కరువు కాటకాలు సంభవించే అవకాశం వుందని, 2023లో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండొచ్చని గుటెర్రస్ చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎరువులు, ఇంధన ధరలు పెరగడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది ఆహార లభ్యతలో ఏర్పడే సమస్యలు వచ్చే ఏడాది ప్రపంచ ఆహార కొరతకు దారితీయొచ్చని ఐరాస చెబుతోంది. ఇదే జరిగితే...ప్రజల జీవన ప్రమాణం మరింత దిగజారుతుంది. 'పేదరికాన్ని తొలగించడానికి ప్రయత్నించడం దాతృత్వం కాదు. అది అసలైన న్యాయం. ఇది ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగం. అంతేకాదు... ఇది గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవించే హక్కు' అని నెల్సన్ మండేలా అంటారు. ఈ రకమైన కనీస హక్కులను కాలరాసి, 'పేదల దినోత్సవం' అంటూ ఏడాదికోరోజు హడావుడి చేయడం వల్ల పేదలకు ఒరిగేది లేదు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలు ధనవంతుల్ని మరింత సంపన్నులుగా, పేదల్ని నిరుపేదలుగా మారుస్తున్నాయి. 'బలవంతుడు సంపద మింగి దరిద్రం పంచుతాడ'ని అంటాడు నగముని. దేశంలోని అత్యధిక సంపద అదానీ, అంబానీ వంటి కొద్దిమంది దగ్గర పోగు పడుతోంది. రైతులు కూలీలవుతున్నారు. కూలీలు బతుకుదెరువు దొరక్క వలసలతో ఆగమవుతున్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తోన్న నయా ఉదారవాద విధానాలు ఈ అంతరాలను మరింత పెంచుతున్నాయి. అసమానతలను రూపుమాపేందుకు ఆర్థిక విధానాల్లో సమూల మార్పు రావాలి. ప్రపంచమంతా పడగ విప్పిన కార్పొరేట్ల పక్షాన కాకుండా పేదల పక్షాన ఆర్థిక విధానాలు ఉండాలి. ప్రకృతిని కొల్లగొడుతూ, వాతావరణ మార్పులకు కారణమౌతున్నవారిని నిరోధించాలి. అప్పుడు మాత్రమే పేదరికాన్ని, అసమానతలను తరిమికొట్టగలం. ఆనందపుటంచులు చూడగలం. అలాంటి రోజే నిజమైన పేదల 'దినోత్సవం' అవుతుంది.

# మాధవ ధార సిరుల తల్లి " కనక మహా లక్ష్మి " పండుగ నేడు



మాధవధార (విజయభాను న్యూస్): మాధవ ధార సీతన్న గార్డెన్స్ లో వెలిసిన శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి పండుగ నేడు(గురువారం) ఎంతో వేడుకగా జరుపుకుంటారు, అడవిని తలపించే సేతన్న గార్డెన్స్ ప్రాంతాన్ని, స్వర్గీయ సనపల సీతా రామాంజనేయులు కార్పొరేటర్ గా ఉన్న కాలంలో పూర్తిగా అభివృద్ధి చేశారు, ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు, అమ్మవారు ఆలయాన్ని దుర్గ గాయత్రి సమేత కనక మహా లక్ష్మి అమ్మవారి ఆలయంగా తమ సొంత నిధులతో తీర్చి దిద్దారు, ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపట్టి నిత్య పూజ విధులు, దసరా నవరాత్రులు, ఇతర పర్వదినాల్లో ఎంతో వేడుకగా పూజలు నిర్వహిస్తున్నారు, మాధవ ధార కళింగ సామాజిక వర్గ ప్రజలు ఏర్పరుచుకున్న మాధవ యువజన సమాజం ద్వారా గ్రామ పరిపాలన, ఆలయాల నిర్వహణా ఎంతో సమర్థవంతంగా ముందుకూ సాగుతుంది, నేడు జరుగుతున్న కనక మహా లక్ష్మి అమ్మవారి పండుగ ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని, అమ్మ అనుగ్రహం పొందాలి అని, మాధవ ధార గ్రామస్థులు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు పొందాలని ఎండా మాధవ స్వామి కోరారు.

# పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరడమే జగనన్న లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె మూడవ జోన్, 16వ వార్డు లోని ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు విఎంఆర్డిఎ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆనాడు జగనన్న పాదయాత్రలో ప్రజల కష్టాలను, బాధలను చూసి పేదవారికి తిండి, నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో అధికారంలోకి రాగానే నవరత్నాలను ప్రవేశపెట్టి అవి అమలు చేస్తున్నారని తెలిపారు. నేడు మన వార్డులో 1380 పట్టాలను పేదలకు అందించడం జరిగిందని, పట్టాలు తీసుకున్న పేదలు తమకు జగనన్న దయవల్ల సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందంతో జగనన్నను దీవించారని తెలిపారు. ఇంకా ఎవరైనా వార్డులో అర్హత ఉండి ఇల్లు లేని వారు ఉంటే వెంటనే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు మొల్లి అప్పారావు, మండల రెవెన్యూ సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలలో కనీస వేతనాలు అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

శ్రీకాకుళం : అన్ని శాఖలలో కనీస వేతనాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కనీస వేతనాల అమలు పై బుధవారం ఆయన సమీక్షించారు. అన్ని ఇంజనీరింగ్ శాఖలలో కనీస వేతనాలు అమలు పై చర్చించారు. ఇంజనీరింగ్ శాఖలతో పాటు డ్వామా, వ్యవసాయం, పట్టు పరిశ్రమ, కార్మిక, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యానవన, మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల అధికారులతో ఆయన కనీస వేతనాలు పై చర్చించారు. ప్రస్తుతం అన్ని శాఖలలోను కనీస వేతనాలు అమలు జరుగుతున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, డ్వామా పీడీ రోజారాణి, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, పట్టు పరిశ్రమ శాఖ ఎడి అలజంగి విక్టర్ సాల్మన్ రాజు, పరిశ్రమల శాఖ డిడి ఉమామహేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ నుండి డాక్టర్ కృష్ణ మోహన్, ఉద్యానవన శాఖ ఎడి ప్రసాదరావు, కార్మిక శాఖ నుండి శైలేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమయం

## భూతల స్వర్గం

వీడోక్కడు- వాడోక్కడు
అతనోక్కడు - ఆమెొక్కటి
అల్లాడోక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కోక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకోక్కడు వాడే;
ఆ, భగవంతుడోక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడోక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడోక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంక్కోకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిపై;
ఆడే తోళ్ల బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిపై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడోక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు


# పంచాంగం

మాసం : ఆషాడ; తిథి: శు.పాడ్యమి ఉ.8.44; పునర్వసు రా.11.43; /.శ.10.25ల 12.12.

గురువారం 30-06-2022

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# అయ్యప్ప చింతనతో... సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

# భర్త పైనే రేప్ కేసు పెట్టిన పతివ్రతా శిరోమణి అనిత

- రికార్డింగ్ డ్యాన్సుల బేబీ అనిత మాట్లాడితే సూక్తులు.. మేం మాట్లాడితే బూతులా..?
- పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అగిపోవాలన్నదే బాబు కుట్ర
- ఏనాడు దళితుల పక్షాన మాట్లాడని దళిత ద్రోహి అనిత. యామిని, దివ్యవాణిల గతే
- అమ్మఒడి గురించి మాట్లాడే అర్హత పంది పట్టాభికి లేదు
- వైయస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి రోజారాణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కట్టుకున్న భర్త పై రేప్ కేసు పెట్టి కుటుంబ పరువును రోడ్డుపైకి తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కే దక్కుతోందని వైయస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి రోజారాణి ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై, నాయకులపై అనిత చేసిన వ్యాఖ్యలకు స్పందించిన రోజా రాణి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రోజా రాణి మాట్లాడుతూ

అనితా ఓ అనితా అంటూ వేదికల మీద, షిప్పుల్లోనూ రికార్డింగ్ డ్యాన్సులు వేసిన బేబీ అనిత మీడియా ముందుకు ఇచ్చి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంది. ఒక దళిత నాయకురాలు అయ్యి కూడా ఏనాడూ దళితల సంక్షేమం కోసం, దళితుల అభివృద్ధిపైన మాట్లాడలేదు, పనిచేయలేదన్నారు.

అనిత మీడియా ముందుకు వచ్చి నీతులు చెబుతూ, అబద్ధాలు వల్లె వేస్తుంటే, దయ్యం బ్రేక్ డ్యాన్స్ వేసినట్లుంది. అనితకు నౌకల్లో(షిప్) రికార్డింగ్ డ్యాన్సులు చేయడం బాగా అలవాటు. ఆ డ్యాన్సులే వేయాలనుకుంటే.. థాయిలాండ్, గోవా వెళ్లి బికినీ డ్యాన్స్ లు వేసుకో.

చింతకాయల చింతామణి డ్రామా కంపెనీ, చింతకాయల చింతామణి గంజాయి కంపెనీ, చింతకాయల చింతామణి బ్రోకర్ల హౌస్ కు ఓనర్లు అరగుండు అయ్యన్న, అనిత. ఈ మూడు కంపెనీలకు సంబంధించి గోల్డ్ మెడల్స్ ఇవ్వాల్సివస్తే, అయ్యన్నకు, అనితకే ఇవ్వాలి.

ఎంతో ఇష్టపడి, ప్రేమించి పెళ్లిచేసుకున్న భర్తపైనే రేప్ కేసు పెట్టిన పతివ్రతా శిరోమణి అనిత. అటువంటి అనిత, తన గురివింద గింజ సామెతలా, మాపై విమర్శలా? పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిగారిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత నీకు లేదు? నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని అనితను హెచ్చరిస్తున్నాను.

సీఎం జగన్ ఎప్పుడూ ఆప్యాయంగా పిలిచే అక్కచెల్లెమ్మల పట్ల ఉన్న అచెంచలమైన విశ్వాసం, అపారమైన గౌరవంతో నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకంగా చట్టం తెచ్చారు. అంతే కాకుండా కేబినెట్ కూర్పు నుంచి కార్పొరేషన్ పదవుల వరకు అన్నిట్లో మహిళలను అత్యున్నతమైన పదవుల్లో కూర్చొబెట్టారు.రూ.70లక్షలు అప్పు చేసి.. ఏ సర్జరీ చేయించుకున్నావో మాకైతే తెలియదుకానీ, డబ్బులు ఎగ్గొట్టినందుకు ఇప్పుడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నావని అన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి, ఆ పార్టీని కబ్జా చేసి, టీడీపీపై పెత్తనం చేస్తుంటే... అక్కడ నువ్వు దళిత పుట్టుక పుట్టి బానిసలా బతుకుతున్నావు. టీడీపీలో మహిళలకు ఏ పాటి గౌరవం ఇస్తున్నారో, ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన యామిని, దివ్య వాణిలను అడిగితే చెబుతారు. కుక్కలు చింపిన విస్తరిలా మార్చి, నిన్ను తన్ని తరిమేయ్యకోపోతే చూడు. నువ్వు మాట్లాడితే రామాయణం.. మేము మాట్లడితే బూతా? ఇదెక్కడి న్యాయం అనిత..

- గతంలో ఎప్పుడో సంప్రదాయబద్ధంగా నేను చేసిన టిక్ టాక్ లు పట్టుకుని రికార్డింగ్ డ్యాన్సులని అభివర్ణించావు.. మరి నువ్వు చేసిన ఈ రికార్డింగ్ డ్యాన్సుల సంగతి ఏంటి అనిత? .. వేదిక మీద రికార్డింగ్ డ్యాన్సులు వేస్తున్న అనిత వీడియోలను మీడియా ముందు ప్రదర్శించారు.

- అనితలా నేను రికార్డింగ్ డ్యాన్సులు చేయలేదు.. సంప్రదాయబద్ధంగా టిక్ టాక్ లు మాత్రమే చేశాను.. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ దుష్ప్రచారం చేసేవారికి ముందుంది మొసళ్ళ పండుగ.సోషల్ మీడియాలో టీడీపీ తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేస్తున్న విజయసాయిరెడ్డిగారంటే మీరు భయంతో వణికి చస్తున్నారు. అందుకే తప్పుడు కూతలు కూస్తున్నారు. మద్యంలో ఎటువంటి కల్తీ లేదు, మద్యం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని పేదల సంక్షేమ పథకాలకు ఖర్చు చేయకుండా, ఆపాలనే దరిద్రపు ఆలోచన తుప్పు నాయుడిది. ఎస్సీ, ఎస్టీలకు పథకాలు అందకుండా ఆపాలనే ఆలోచన చెత్త నాయుడిది. దళిత్నరాలిగా పుట్టి, దళిత జాతికి నువ్వే ద్రోహం చేస్తావా అనిత?

- నీ సొంత నియోజకవర్గం నుంచి వెళ్లగొడితే వచ్చి ఎక్కడ పడ్డావో తెలుసుగా అనిత.. త్వరలో నిన్ను అందరూ ముంచేస్తారు.. ఆ తర్వాత బాధపడి ప్రయోజనం ఉండదు. ముందే మేలుకో.

- పెందుర్తి నియోజకవర్గంలో జర్రిపోతులపాలెంలో దళిత మహిళను వివస్త్రను చేస్తుంటే.. అప్పుడు నువ్వెక్కడ రికార్డింగ్ డ్యాన్స్ లు చేస్తున్నావు?

- చంద్రబాబు హయాంలో ఆడపిల్లలకు అన్యాయం జరిగితే ఏనాడైనా మీడియా ముందుకు వచ్చి మాట్లాడావా? నువ్వు ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడతావా? విజయసాయిరెడ్డి గారి గురించి మాట్లాడతావా? . ఒళ్లు దగ్గర పెట్టుకో అనిత.! నీ ఇంటికి వచ్చి మహిళలు నీకు తగిన శాస్తి చేసే రోజులు దగ్గర పడ్డాయి..

- అధికారాన్ని అడ్డం పెట్టుకుని, నీవు గతంలో దోచేసిన భూములకు సమాధానం చెప్పు.. టీడీపీ మహిళా అధ్యక్షురాలని చెప్పుకుని అనితా చేసే అరాచకాలు, నడిపే కంపెనీలపై తక్షణమే విచారణ వేయాలి. ఇక పంది పట్టాభి అమ్మ ఒడి గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నాడు. స్టూడెంట్స్ డబ్బులు దోచేసిన దొంగ పట్టాభికి.. అమ్మ ఒడి పథకం గురించి ఏం తెలుసు అని మాట్లాడుతున్నాడు.సీఎం వైయస్ జగన్ రాష్ట్రంలో సామాజిక విప్లవం తేవడంతోపాటు, విప్లవాత్మకమైన నిర్ణయాలతో సంక్షేమం- అభివృద్ధిలో పాలనను పరిగెత్తిస్తుంటే.. అది చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియంతో సహా, బైజూస్ యాప్ పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. విద్యార్థులకు ఏ లోటు లేకుండా గోరుముద్ద కార్యక్రమం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు యూనిఫాం, పుస్తకాలు, సాక్సులు, షూ.. ప్రతి ఒక్కటీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు పరిశీలించి ఉచితంగా అందిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే అమ్మ ఒడి లాంటి గొప్ప కార్యక్రమంతో పాటు, గోరుముద్దు, విద్యాకానుక తదితర పథకాలు ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారు..

- సీఎం జగన్ వల్లే మేము సంతోషంగా స్కూల్ కు వెళ్ళి చదువుకుంటున్నామని పిల్లలు ఎంతో ఆనందంతో చెబుతున్నారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి ఒక్క పథకం అయినా అమలు చేశారా? జగన్ పరిపాలన చూసి ఓర్వలేక తుప్పు నాయుడు, పప్పు నాయుడు, టీడీపీ నాయకులు ఇష్టంవచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అల్లంపల్లి రాజాబాబు మాట్లాడుతూ. అనిత చట్ట సభల్లో పనిచేసిందా? లేక వేరే బ్రోకర్.. హౌసులు ఏమైనా నడిపిందా? అన్నట్టుగా ఆమె మాటలు, చేష్టలు ఉన్నాయి.

- ముఖ్యమంత్రి జగన్ గారు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పాటుపడుతూ, మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటిస్తే.. దానిపైనా విషం కక్కారు. విజయసాయిరెడ్డి గారు ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని చూస్తుంటే... అనిత మేకప్ కొట్టకుని మైక్ ముందుకు వచ్చి నోటకొచ్చినట్టు మాట్లాడుతుంది.

- అనిత ఏ మద్యం తాగుతుంది.. ఏపీలో మందు తాగుతున్నావా? లేక పప్పు బాబు, తుప్పు బాబు ఇచ్చిన ఇంటర్నేషనల్ మందు ఏమైనా తాగుతున్నావా? అందుకే పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారు. నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదన్నారు. ఈ సమావేశంలో పలువురు వైకాపా దళిత నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులం అని చెప్పి నగదు దోపిడీ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పోలీసులం అని చెటప్పి యువకులు వద్ద నగదు దోపిడీ ఛేసిన 5గురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం సబ్బవరం మండలం, హరిపాక గ్రామానికి చెందిన దాసరి మణికంఠ తన స్నేహితులతో స్థానిక బీచ్ దగ్గర ఉన్న రిసార్ట్స్ లో సోమవారం రాత్రి బస చేసారు. కాగా మరుసటిరోజు తెల్లవారు జామున 4గంటలకు తలుపు శబ్దం కావడంతో తలుపు తెరిచారు. దాంతో కొంతమంది వ్యక్తులు రూంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మేము పోలీసుల మని భయపెట్టి వారివద్ద ఉన్న రూ.76,900 తీసుకుని పారిపోయారు. అయితే రిసార్ట్స్ లో ఉన్న వారికి డౌట్ వచ్చి పారిపోతున్న వారిని పట్టుకోవడానికి పరిగెత్తగా పుక్కాల కరుణ అనే యువకుడు దొరికాడు. వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. కరుణ ద్వారా మిగతా నలుగురుని పట్టుకున్నట్లు పోలీసులు చెప్పారు. దాసరి మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాలిగ్రామ సతీష్, పుక్కాల కరుణ,ఎలపల్లి పవన్ సాయి, సూరాడ వెంకటేష్,చిన్న శివ ప్రసాద్ లపై ఎస్ఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అదుపు తప్పిన ట్రాక్టర్

## తప్పిన పెను ప్రమాదం



కాత్రేనికోన (విజయభాను న్యూస్) : మండలం కాత్రేనికోన కుండలేశ్వరం ఆర్అండ్బి రోడ్డుపై తామర చెరువు సమీపంలో ఒక ట్రాక్టర్ అదుపుతప్పి కాలువ పైపు దూసుకుపోయే కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. కొబ్బరికాయలు లోడ్ తో కుండలేశ్వరం నుండి కాత్రేనికోన వైపు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది ప్రమాద సమయంలో డ్రైవర్ తో పాటు ట్రాక్టర్లో ఉన్నవారు క్రిందికి దూకేయడంతో పెను ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు.

# జిల్లాలు మారిన ప్రభుత్వ కార్యాలయాలపై

## నేమ్ బోర్డు మారలేదు.. నేమ్ బోర్డు కాస్త మార్చండి




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఏప్రిల్ నెలలో నూతనంగా 13 జిల్లాలు ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో అనకాపల్లి జిల్లా ఉంది. గతంలో విశాఖ జిల్లాలో ఉన్న అచ్యుతాపురం మండలం ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో కలిసింది. జిల్లాలు ఏర్పడి సుమారు మూడు నెలలు అవుతున్న కొన్ని ప్రభుత్వ కార్యాలయాలపై నేమ్ బోర్డు మాత్రం మారలేదు. వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఈ నేమ్ బోర్డు లను చూసి అయోమయానికి గురవుతున్నారు.

అచ్యుతాపురం మండలం విశాఖ జిల్లా లేదా అనకాపల్లి జిల్లా..? మారితే ఎందుకు పేరు మార్చలేదు ...? అని ఆశ్చర్య పోతున్నారు. నేమ్ బోర్డ్ పై జిల్లా పేరు ఎప్పుడు మారుస్తారో .... ?

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు తగవు

## మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి..



అనంతగిరి, విజయబాను న్యూస్ : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పై వైసీపీ పార్టీ నాయకులుమంటూ చెప్పుకొంటూ తప్పుడు ఆరోపణలు చేయడం తగదని, అనంతగిరి మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి. మార్కెట్ యార్డు డైరెక్టర్ సూర్య నారాయణ ఖండించారు. వీరు విలేకరులతో మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వాళ్లకు ఎప్పుడు అన్యాయం జరగ దని, అరుకు నియోజకవర్గం అభివృద్ధి అను నిత్యం పాటుపడుతున్న ఎమ్మెల్యే చెట్టి ఫల్గు ణపై చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని, పార్టీలో కష్టపడే కార్యకర్తలు, నాయకు లందరికి సముచిత స్థానం కల్పిస్తున్నారని, అన్ని కులాలను కలుపుకొంటు నియోజక వర్గంలో ఉన్నత పదవులను ఇచ్చేందుకు, ఎమ్మెల్యే తనవంతు కృషి చేస్తు న్నారని గుర్తుచేశారు. గతాన్ని మరచిపోయి ఆరోపణలు చేయ డం ధారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరకు నియోజక వర్గంలో 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపునకు నాయకులు,పనిచేయాలని, శాసన సభ్యులు పై దుష్ప్ర చారాలు మానుకొని ముందుకు సాగాలని కోరారు.

### కెజీబివి లో ఇంటర్ మొదటి సంవత్సరం కు

# దరఖాస్తులు చేసుకోండి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) స్థానిక గొల్లలపాలెం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 2022-2023 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం బై పి సి లో 40 సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలియజేసారు. పదవతరగతి ఉత్తీర్ణ త అయిన అనాధ ,దివ్యాంగ బాలికలు ఎస్ సి,ఎస్ టి, ఓ బి సీ, మైనార్టీ వర్గానికి చెందిన వారు ఈ నెల 29 నుండి జూలై 12 లోపు ఆన్లైన్ లో వెబ్ సైట్ https://apkgbv.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మంచినీటి కొళాయి మరమ్మతులు చేయాలని

## గిరిజన సంఘం మండల కార్యదర్శి కొండలరావు డిమాండ్







అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం వేంగడ పంచాయతీ పరిధిలో గల బాంజోడ గ్రామంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎస్ కొండలరావు పర్యటన చేశారు గ్రామంలో సోలార్ కొళాయి. ఉన్నది గ్రామంలో మంచినీటి కొళాయి మరమ్మతులు చేయాలని. ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం గడప గడప కార్యక్రమం నిర్వహించి. ప్రజలకు మభ్య పెడుతూ. అని విధాలుగా. ప్రభుత్వం సాయం చేస్తున్నాము అంటూ చెప్పుకుంటూ ప్రజలకు మోసం చేస్తున్నారు తప్ప. ప్రజలకు మంచినీళ్ల రోడ్లు. పింఛన్ ఇల్లులు డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కారం చెయ్యకుండా గడప గడపకు కార్యక్రమం పెడుతున్నారు.కాని ప్రజలకు న్యాయమైన సమస్యలు పరిష్కారం చెయ్యడం లేదు వెంటనే ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చెయ్యాలని గిరిజన సంఘం మండలం కార్యదర్శి కొండల రావు డిమాండ్ చేయడం జరిగింది.

# మండల తహశీల్ధార్ కార్యాలయం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ముట్టడి

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : ప్రభుత్వం చేస్తున్న పాలనా అలాగే అత్యధిక ధరలకు గాను బుధవారం అరకులోయ తాసిల్దార్ కార్యాలయం ముట్టడీ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు వైసిపి టిడిపి ప్రభుత్వ కాలంలో ప్రజాసమస్యలు చర్చించకుండా వ్యక్తిగతంగా వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రసంగాలతో కాలం గడుపుతున్నారన్నారు నరేంద్ర మోడీ ప్రజల పైన విపరీతంగా భారం మోపుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేస్తూ ఉంటే నోరు మెదపకుండా కేంద్ర ప్రభుత్వానికి అండదండగా నిలుస్తూ గిరిజనులకు ఉన్న హక్కులన్నీ కాల రాస్తూ ఉంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. పేదలకు విద్య ,వైద్యం అందకుండా నిర్లక్ష్యం చేస్తుంది. ఇటువంటి సమస్యల పై మనం ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు చీమకుట్టినట్టు కూడా వ్యవహరించడం లేదన్నారు. సిపిఎం పార్టీ మండల నాయకులు పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ పేదలబుడు పంచాయతీ టౌన్షిప్ పేరుతో శరభగుడ, కంఠబంసుగుడ,తాంగులగుడ గిరిజనులు భూములు నష్టపోయిన రైతులకు ఈరోజు వరకు నష్టపరిహారం ఇవ్వకపోగా నిర్మించుకున్న ఇల్లులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయలేదు తక్షణమే వారికి ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జగనన్న హౌసింగ్ నిర్మాణం పేరుతో ఇల్లు పట్టాలు ఇచ్చిన వారికి ఇల్లు నిర్మాణం చేయ్యాలేదు ఇల్లు పట్టాలు ఇచ్చిన వారికి తక్షణమే ఇల్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ, అరకు వెళ్లి మండలం 14 పంచాయతీ పరిధిలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయడంలో వైసిపి ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో తీవ్రంగా విఫలం చెందారు గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. సిసి రోడ్డు డ్రాయినేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయి. వీధి దీపాలు వెలగడంలేదు అన్నారు. మండలంలో గిరిజనులు సాగుచేస్తున్నా రైతు లకు పోడు పట్టాలు పూర్తి స్థాయిలో ఇవ్వడంలేదు మూడు ఎకరాల విస్తీర్ణంలో సాగుచేసే రైతులకు 60 సెంట్లు సాగుచేస్తునట్లు తప్పుడు కొలతలతో పట్టాలు పంపిణీ చేశారుఅన్నారు అరకు వెళ్లి మండలానికి చెందిన బొండం ఇరగాయి, లోతేరు, పంచాయతీలో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు ఎస్ కోట రేంజ్ పరిధిలో ఉన్న ఫారెస్ట్ వారు పట్టాలు ఇవ్వకుండా అడ్డుతున్నారు.

ఈ పంచాయతీలో ఉన్న రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయాలి. మండలంలో ఇల్లు పట్టాలు పంపిణీ చేసి ఇల్లును నిర్మాణం చేయలేదు పట్టా ఇచ్చి ఇంటిపనులు వసులు చేసినా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇల్లులు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందనారు . గతంలో నిర్మించిన ఇల్లులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలి. మండలంలో పివిటిజి లకు ఇచ్చిన తెల్లరేషన్ కార్డు లకు అంత్యోదయ కార్డులగా బదిలిచేసి 35 కేజీలు బియ్యం పంపిణీ చేయాలి. మండలంలో పెండింగ్లో ఉన్న రోడ్డు బ్రిడ్జిలు తక్షణమే పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తునమన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతుబరుసకేంద్రంలో విత్తనాలు లేక గిరిజనులు దళారులు చేతిలో నాసిరకమైన విత్తనాలు తీసుకుని తీవ్రంగా నష్టపోతున్నారు రైతు భరోసా కేంద్రాలు వద్ద రైతులకు ఎటువంటి ఉపయోగం లేని పద్ధతిలో ప్రభుత్వం తీవ్రంగా మోసగిస్తుంది ఏజెన్సీ ప్రాంతం అరకు వేలి మండలంలో గిరిజన పేదలకు 244 రేషన్ కార్డులు తొలగించడం దారుణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన కాలంలో గిరిజనుల హక్కులు చట్టాలు తొలగించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భూములు ఎక్కువ ఉన్నాయి అన పేరుతో ఎటువంటి ఆదాయం రాని వారికి కూడా రేషన్ కార్డులు తొలగించి రేషన్ అందకుండా కొట్టినట్టు చేశారు. రైతుల అభివృద్ధి కోసం మండలంలో ఎక్కడ కూడా చెక్ డ్యామ్ మరమ్మతులు చేయలేదు ఉన్నా చెక్ డ్యామ్ లు పూర్తిగా పాడై పోవడంతో రైతుల సాగు భూమి కి నీరు అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు హుదూద్ తాకిడికి నష్టపోయిన గ్రామాలకు ఈరోజు వరకు ఇల్లు నిర్మాణం చేయకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుంది ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేయడం లేదు .నిత్యవసర సరుకులకు విపరీతంగా ధరలు పెంచి పేదలపై భారంమోపుతది. నూతన ఆటవి పాలసీ విధానంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై వత్తిడి చేసి గిరిజన ప్రాంతంలో అడవి మీద హక్కు లేకుండా గిరిజనులకు అడవి నుండి గెంటి వేయాలని చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని ఈ సందర్భంగా గిరిజనులకు పిలుపునివ్వడం జరిగిందనారు ఈ సందర్భంగా గా గిరిజన గ్రామాల్లో మౌలిక సమస్య పరిష్కారం చేయకపోతే చలో కలెక్టరేట్ తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జి. బుజ్జిబాబు, గెమ్మెలి చిన్నబాబు, భగత్రం, పొద్దు బాలదే, కూర్మన్న, నాని బాబు ,మొద్దు కోగేశ్వరరావు, నాగేష్, దశరథ్ బాబురావు,రాజు తదితరులు గిరి జనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో

# జూలై 1న నగరంలో జగన్నాథ్ రథయాత్ర



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉత్కల్ సాంస్కృతిక సమాజ్, విశాఖపట్నంలో నివసిస్తున్న ఒడిస్సా కు చెందిన ప్రముఖ సామాజిక-సాంస్కృతిక సంస్థ ఈ ఏడాది వార్షిక రథయాత్ర ఉత్సవాలను జూలై 1న నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. కోవిడ్ - 19 మహమ్మారి కారణంగా గత రెండేళ్ళలో ఘనంగా నిర్వహించిని కారణంగా ఈ సంవత్సరం ఉత్కల్ సమాజ్ తొమ్మిది రోజుల వేడుకను ప్రతిష్టాత్మక వేడుకగా మార్చింది. జగన్నాథుడు, సోదరి సుభద్ర మరియు సోదరుడు బలభద్ర (బలరామ) దేవతలను మోసే రథం యొక్క రంగుల ఊరేగింపు దస్పల్లా హిల్స్ (ఆల్ ఇండియా రేడియో సమీపంలో) జగన్నాథ ఆలయ సముదాయం నుండి సమీపంలోని జగన్నాథుని అత్తవారి స్థలమైన గుండిచా ఘర్ శాంతిఆశ్రమం (లాసన్సు బే కాలనీ) వరకు తీసుకువెళతారు. ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ అధ్యక్షుడు మరియు ఒరిస్సా స్టీవ్ డోర్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జె కె నాయక్ బుధవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ పండుగ అన్ని వర్గాల ప్రజలు మరియు వర్గాల ప్రజలను ఆకర్షిస్తుందని, అందులో వారు ప్రార్థనలు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. సామాన్యులకు దర్శనం కల్పించేందుకు తొలిసారిగా జగన్నాథుడు గర్భగుడి నుంచి మాడవీధుల్లోకి రావడంతో ఈ పండుగకు విశిష్టత ఉందని అన్నారు.దస్పల్లా హిల్స్లోని ప్రధాన ఆలయం నుంచి చిల్డ్రన్స్ ఎరీనా, మిలీనియం బంక్, ఆంధ్రా యూనివర్శిటీ గేట్, చిన్న వాల్టెయిర్, వుడా పార్క్, శాంతి ఆశ్రమం మీదుగా లాసన్స్ బే కాలనీలోని గుండిచా ఆలయం వరకు రథాన్ని భక్తులు తీసుకెళ్తారని చెప్పారు. దేవస్నాన పూర్ణిమ తర్వాత కోలుకుని బయటికి వచ్చిన దేవతలు తొమ్మిది రోజుల యాత్రకు ఒకరోజు ముందు జూన్ 29 నవజూబన్ దర్శనానికి భక్తులకు దర్శనం ఇస్తారు.ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ ఆలయంలో అనుసరించే ఆచారాల ప్రకారం బుధవారం సాయంత్రం దేవతలను తులసి ఆకులతో అలంకరణ, జూలై 1 మధ్యాహ్నం, పూర్వపు దస్పల్లా రాయల్టీ సభ్యుడు లాల్ సాహెబ్ ప్రమోద్ భంజా డియోచే సాంప్రదాయ చీరా పహ్రా (రథాన్ని శుభ్రపరచడం) తర్వాత పహండి బిజే అనే ఆచారంలో దేవతలను గర్భగుడి నుండి రథానికి తీసుకువెళతారు.

**హరిబోల్స్ సంగీతం మరియు కీర్తన** : దేవతలు గుండిచా ఆలయంలో నివసించి, ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు, దీనిని బహుద యాత్ర (తిరిగి యాత్ర) అని పిలుస్తారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో పొడ పిత, చెనా పోడ మరియు సాంప్రదాయ ఒడియా ఆహారాలు ప్రసాదంగా అందించబడతాయి. ఉత్కళ సాంస్కృతిక సమాజ్ అధ్యక్షుడు జె.కె. గుండిచా ఘర్ వద్ద జరిగే రథోత్సవం, ఆ తర్వాత జరిగే నిత్య పూజలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నాయక్, ప్రధాన కార్యదర్శి బిమల్ కుమార్ మహంత కోరారు. సమాజ్ కార్యకలాపాల గురించి వివరిస్తూ, వారు ఏప్రిల్ 1న ఒడిశా ఆవిర్భావ దినోత్సవాన్ని మరియు తమ రాష్ట్రంలోని ఇతర పండుగలను పాటిస్తున్నట్లు చెప్పారు. బాధ్యతాయుతమైన స్వచ్ఛంద సంస్థగా, సమాజ్ ప్రతి నెలలో 2వ శనివారం నారాయణ్ సేవ అందిస్తుంది, క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుంది మరియు లాక్డౌన్ విధించిన తర్వాత వివిధ ప్రదేశాలలో చిక్కుకుపోయిన వలస కార్మికులకు రేషన్ మరియు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. కోవిడ్ 19 కారణంగా. సమాజ్ ఒడిశాలోని వివిధ ప్రాంతాల నుండి నగరానికి వైద్య సంరక్షణపై వచ్చే ప్రజలకు సరసమైన ధరలో ఆలయ ప్రాంగణంలో వసతి కల్పిస్తుందని తెలిపారు.

# మంచినీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

## సీపీఎం మండల కార్యదర్శి నాగులు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి.. కాశీపట్నం పంచాయతీ మండపర్తి పందిరివలస లంజెలగుండం గ్రామ లకు మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కాశీపట్నం గ్రామ సచివాలయం వద్ద ధర్నా,. నిర్వహించారు ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమెల నాగులు మాట్లాడుతూ సంబందిత అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులు తీసుకోవడం వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించే పరిస్థితి లేదని ఆయన చెప్పారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు అనంతరం పంచాయతీ కార్యదర్శి రామస్వామి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మామిడి క్రిష్ణ జన్ని సుబ్బారావు దేముడు సింగులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన

## మల్లు వలస సూర్యనారాయణకు ఘన సత్కారం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ దళిత బహుజనసేన రాష్ట్రఅధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లు వలస సూర్యనారాయణ వ్యవస్థాపక అధ్యక్షలు చింతాడ సూర్యం మాట్లాడుతూ దళిత బహుజన సేన దేయము సమాజక న్యాయము గా నిరంతరము సేవలు అందించే దిశలో నడుస్తుంది అని అన్నారు అన్గారిని వర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు చేసి సేవా కార్యక్రమము దళిత బహుజన సేన సంఘం అందించిందని తెలియజేశారు కరోనా మహమారివలన కష్టకాలములోపేద ప్రజలకు అనేకమందికి శానిటైజరు కిరాణా బియ్యము పప్పులు వుప్పులు సబ్బులు ఆయిలు దుప్పట్లు పంపిణీ చేయడం సమస్తము గత 4 సం అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేశారు దళిత బహుజనసేన నిరంతరం అనేక సేవాకార్యక్రమాలు చేస్తుంది మరియు నూతన అధ్యక్షులుగా మ ల్లువల స సూర్యనారాయణ గారు ఏకగ్రీవంగా ఎన్నిక చేయ టం అనేది అది చాలా శుభపరిణామం అని తెలియజేశారు సూర్యనారాయణ మాట్లాడుతూ నాకు అప్ప చెప్పినటువంటి ఈ యొక్క ఉన్నతమైన పదవులు ఉన్నతమైన అధ్యక్ష పదవికి ఎట్టిపరిస్థితుల్లోనూ కూడా ఎటువంటి రిమార్క్ పడకుండా భద్రంగా పవిత్రంగా సంఘాన్ని కాపాడుకుంటాము అని తెలియజేశారు నమ్మకా ని ఒమ్మి చేయకుండా ఇచ్చినటువంటి ఉన్నతమైన పదవిని కాపాడుకుంటానని తెలియజేశారు నాకు పదవి ఇచ్చినా నా అధినాయక లో చింతాడ సూర్యకి ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే నా కార్యవర్గ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను తప్పనిసరిగా కార్యవర్గం కు ప్రతి ఒక్కరు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది చెవ్వేటి జీవన్ కుమార్ మాట్లాడుతూ దళిత బహుజన సేన సంఘము ఒక తల్లితో సమానం అని చెప్పి తెలియజేశారు మనము పవిత్రముగా చూసుకుని కార్యక్రమాలు నిరంతరము ఇంకా ఉన్నతముగా చేయాలని ఆలోచనతో నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా దళిత బహుజనసేనకు దళిత బహుజన సేనవ్యవస్థాపక అధ్యక్షులు చింతాడ సూర్య ముకి కార్యవర్గానికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు అనంతరము నూతన అధ్యక్షుల కు సన్మానము తో బాధ్యత లు అప్పజెప్పారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన సేన మహిళా అధికార ప్రతినిధి గండి రాజేశ్వరీ ఐజాక్ సిఐఎస్ఎఫ్ అనపర్తి అప్పరావు గంపల అప్పారావు బజాజ్ రాజు గోటువాడ రాజు పలివిల నూకరాజు తేజా సనహుల లక్ష్మి పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# బకాయిపడ్డ వేతనాలు చెల్లించాలి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం గొర్లివాని పాలెం సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకురాలు పి మాణిక్యం మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు బకాయి పడ్డ ఆరు వారాలు వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు .కష్టాల్లో ఉన్న ప్రజలకు వేతనాలు బకాయిలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు పని ప్రదేశంలో టెంట్ మెడికల్ కిట్లు మంచినీటి సౌకర్యం మజ్జిగ వంటివి ప్రభుత్వం కల్పించకపోవడం దుర్మార్గం అన్నారు .ఎండాకాలం వేతనం30% అదనంగా ఇవ్వాల్సి ఉండగా ఉన్నది తగ్గించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే ఉపాధిహామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెరుగుతున్న నిత్యావసర సరకుల ధరలను అరికట్టాలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటలక్ష్మి పుష్ప. అక్కులమ్మ,పి. చిన్న దేవుడు, సరోజిని, పార్వతి, జి.సోమలమ్మ పాల్గొన్నారు.

# ఉపేంద్ర హీరోగా యాద కుమార్ దర్శకత్వంలో సినిమా

- **1న టైటిల్ ప్రకటన అక్టోబర్ 29న విడుదల**
- **పాత ఔత్సాహిక నటీనటులతో త్వరలోనే సెట్స్పైకి**
- **సమర్పకుడు కంచర్ల అచ్యుత రావు**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సాయిరాం సేవ సమితి వ్యవస్థాకులూ స్వచ్ఛంద సేవకులు కంచర్ల అచ్యుతరావు సమర్పనలో యాద కుమార్ దర్శకత్వంలో తీయబోయే ప్రొడక్షన్ లో ఉపేంద్ర హీరోగ నటించే సినిమా జులైలో ప్రారంభం అవుతోంది. సామాజిక సందేశాత్మక ఇతివృత్తం తో తెరకెక్కించే ఈ సినిమా రెండు షెడ్యూల్ లలో పూర్తి చేసి అక్టోబర్ 29న హీరో ఉపేంద్ర పుట్టినరోజు న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రచార తొలి ఈవెంట్ ను విశాఖపట్నం వీజేఎఫ్ డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించారు. ఎస్.ఎస్.ఎల్.ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల ఉపేంద్ర నిర్మాణ సారధ్యంలో రూపొందే ఈ సినిమా ప్రచార ముద్రిత గొడుగులను ఇదే వేదికపై ఆవిష్కరించారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులూ శ్రీ గంట్ల శ్రీనుబాబు , ఉపాధ్యక్షుడు నాగరాజ్ పట్నాయక్ , దర్శకుడు యాదకుమార్., సినిమా సమర్పకుడు కంచర్ల అచ్యుతరావు., విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్దన్ రావు., రంగస్థల నంది అవార్డు గ్రహీత శివజ్యోతిలు ఈ కర్యక్రమంలో భాగం అయ్యారు. ఈ సందర్భంగా కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఉపేంద్ర హీరోగ తమ బ్యానర్ లో నిర్మిస్తున్న ఈ సినిమా టైటిల్ ఆవిష్కరణ జులై ఒకటో తేదీన వుడా బాలల ఎరీనా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజిక సేవలో ఉండే తాను దర్శకుడు యాద కుమార్ ద్వారా సమాజానికీ మరీ ముఖ్యంగ యువతకు సందేశంతో కూడిన రాజకీయ అంశాల మిళితంగ తెరకెక్కిస్తున్నట్లుగ చెప్పారు. వ్యాపార ధోరణి తో కాకుండా యువతరానికి వారి భవితకూ మార్గదర్శక స్ఫూర్తిని నింపేలా సినిమా ఉంటుందన్నారు. సినిమా విడుదల రోజూన పది లక్షల రూపాయలను జర్నలిస్టుల సంక్షేమార్ధం వీజేఎఫ్ కు విరాలం ఇస్తానని ప్రకటించారు. జర్నలిస్టుల పిల్లల స్కాలర్ షిప్ లు వంటివి ఇక నుంచి తానూ వీజేఎఫ్ తో అనుసంధానమై ఇచ్చేందుకు ముందుకు వస్తానని ప్రకటించారు. ఇంత వరకూ పదిమందీ



భోజనం చేస్తే చూసి సంతోషించిన తాను భవిష్యత్తు లోనే సేవలను కొనసాగిస్తూనే ముందుకు సాగుతానన్నారు. వీజేఎఫ్ అధ్యక్షులూ జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీ గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కంచర్ల అచ్యుతరావు సంకల్పం అప్పన్న ఆశిస్సులతో విజయం సాధించాలని ఆశించారు. ఉత్తరాంధ్ర లో కళాకారులకు కొదవ లేదన్నారు. విశాఖ గడ్డపై నుండి మరో హీరో ఉపేంద్ర వెండితెరపై విజయ పథాన్ని అందుకోవాలన్నారు. సమాజానికి జర్నలిస్టులూ కళాకారులు రెండు కళ్లు అని చెబుతూ గంట్ల శ్రీనుబాబు ప్రాణం ఉన్నంత వరకూ వీరికి సేవ చేయడంలో ముందుంటానని చెప్పారు. ఉత్తరాంధ్ర లో ప్రతిభకు కొదవ లేదని చెబుతూ యాదకుమార్ దర్శకునిగ విజయం సాధించాలనీ హీరోగ ఉపేంద్ర సక్సెస్ అందుకోవాలన్నారు. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ సంఘ సేవకులు కంచర్ల అచ్యుతరావు, యాదకుమార్ ల కాంబినేషన్ లో నిర్మితమయ్యే ఈ సినిమా విజయం సాధించాలని ఆశించారు. విశాఖలోని మీడియా ఇచ్చే సహకారం లా వేరే ఇంకెక్కడా ఉండదన్నారు. విశాఖ జర్నలిస్టుల లోనూ సినిమా రంగంతో అనుబంధం ఉన్న వారున్నారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర రక్షణ జేయేసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రల కష్టాలనూ పురోగతి చెందకుండా జరుగుతున్న అణచివేత వంటి అంశాలకూ ఈ సినిమా లో చోటు ఉంటే బాగుంటుందని ఆశించారు. యువత రాజీయాల్లోకి వచ్చి నిలబడితే జరిగే మేలునూ ప్రస్థావించాలని దర్శక నిర్మాతలను కోరారు. విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలూ జనార్దన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రంగస్థల నంది అవార్డు గ్రహీత శివజ్యోతి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కళాకారులకు వీలైనంత ఎక్కువ మందికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. దర్శకులు యాదకుమార్ మాట్లాడుతూ కంచర్ల అచ్యుతరావు చెప్పిన పాయింట్ ఆధారంగ కథను రూపొందించి స్క్రీన్ ప్లే డైలాగ్స్ తొ తాను దర్శకత్వం వహిస్తున్నానని చెప్పారు. సినీమాలో అయిదు పాటలు ఉంటాయనీ రఘు కుంచె సంగీతం అదిస్తున్నారనీ తెలిపారు. పూర్తి కమర్షియల్ ఎలిమెంట్స్ తో వైజాగ్, తూర్పుగోదావరి జిల్లా, కోల్కత్తా., ముంబై నగరాల్లో షూటింగ్ జరుపుకుని రెఃడు షెడ్యూల్ లలో పూర్తి చేస్తామన్నారు. జులై ఒకటో తేదీన టైటిల్ ఫస్ట్ లుక్ ఆవిష్కరణ చేపడతామన్నారు. గతంలో తాను 250 ఎపిసోడ్స్ సీరియల్ లో హీరోగ నటించానని., కొన్ని నిర్మించి మరికొన్ని దర్శకత్వం వహించానని చెప్పారు. ఉపేంద్రను హీరోగ పరిచయం చేసే అవకాశం తనకు ఇచ్చినందుకు కంచర్ల అచ్యుతరావు కూ., సహకరించిన క్యాలూ జనార్దన్ కూ ధన్యవాదాలు తెలిపారు.

# హస్టల్స్ లో స్ప్రేయింగ్ చేయించిన

## వైద్య సిబ్బంది



పరవాడ (విజయభాను న్యూస్) : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాల తెరవకముందే స్ప్రే చేయవలెనని ఆదేశించారు.కనుక బాయ్స్ హాస్టల్, పరవాడ గర్ల్స్ హాస్టల్, తానం హాస్టల్ లో బుధవారం స్ప్రేయింగ్ ఎసిఎమ్ 5శాతం పోకల్ స్ప్రేయింగ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పరవాడ డాక్టర్ ఐఅర్ రంజిత్ , హస్టల్ వార్డెన్స్ , అప్పన్న సిహెచ్ ఒ ,నాయుడు,సతీష్ ,ఇందిరా మరియు అశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## పీరల్ హార్బర్‌కు చేరిన సాత్పురా

విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఐఎన్ఎస్ సాత్పురా హవాయి దీవిలోని పీరల్ హార్బర్‌కు సాయంత్రం చేరుకుంది. దీంతోపాటు ఇండియన్ నేవీకి చెందిన పీ81 పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇక్కడకు చేరింది. ఆరు వారాల పాటు ఇక్కడ జరిగే నేవల్ ఎక్సర్‌సైజుల్లో ఇవి పాల్గొంటాయి.

# నేడే విశాఖ జిల్లా వైసీపీ ప్లీనరీ

- గురజాడ కళాక్షేత్రం లో నిర్వహణ, ఏర్పాట్లు పూర్తి
- విశాఖ అభివృద్ధి పై ప్లీనరీలో పలు తీర్మానాలు
- నగర అధ్యక్షుడు, ఎంఎల్ఏ అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా వైసీపీ ప్లీనరీ గురజాడ కళాక్షేత్రం లో నేడు గురువారం 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అద్యక్షుడు అవంతి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక మద్దిలపాలెం పార్టీ కార్యలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లీనరీలో విశాఖ అభివృద్ధి పై పలు తీర్మానాలు చేసి రాష్ట్ర ప్లీనరీ దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో విశాఖ జిల్లాను అభివృద్ధి లో అగ్రపధన నిలపడమే తన లక్ష్యమని తెలిపారు.అభివృద్ధి తో సమానంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వనిదే అని,అక్కచెల్లెమ్మ ల అభివృద్ధి కి జగన్ పాటుపడూతు అసలైన స్త్రీ పక్షపతిగా నిలిచారని తెలిపారు. ప్రతీ పథకం అన్ని వర్గాలకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్, మరియు తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ప్రత్యేక అతిధి జిల్లా ఇన్ ఛార్జ మంత్రి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ & వైద్య విద్య మంత్రి విడుదల రజని, నగర మేయర్, జిల్లా పరిషత్తు చైర్మన్ , పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు , శాసన సభ్యులు, సమన్వయ కర్తలు, మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర , జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మలు, డిప్యూటీ మేయర్లు , జి.వి.ఎం.సి కార్పొరేటర్లు, రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు, నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటి సభ్యులు, రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, ఎంపీటీసీ లు, వార్డు అభ్యర్దులు, వార్డు అధ్యక్షులు, సర్పంచ్లు ముఖ్య నాయకులు, సీనియర్ నాయుకులు పాల్గొంటారని తెలియజేశారు..

ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లు తైనాల విజయ కుమార్, ఎస్. ఏ. రహమాన్, బొడ్డేటి కాశీ విశ్వనాథం, మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి

**జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 24వ వార్డు పరిధిలో గాంధీ నగర్, టిపిటి కోలనీ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు సమస్యలైన త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుధ్యం మొదలైన వాటిని స్థానిక ప్రజలను అడిగితెలుసుకున్నారు. వార్డులో ఉన్న గ్రీన్ బెల్ట్ లో చెత్త అధికంగా కనిపిస్తుందని ఆ ప్రాంతాన్ని వెంటనే శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వార్డులో రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టి కాలువలను ఆధునీకరించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యంపై ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి ఎవ్వరికి నిర్దేశించిన పనిని వారిచే చేయించాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణ రసాయనాలతో దోమల మందులు పిచికారి చేయాలని ఆదేశించారు. నగరంలోని దుకాణాలలో ప్లాస్టిక్ వినియోగం జరగకుండా కార్యదర్శులు ఎప్పటికప్పుడు ప్రజలకు, దుకాణదారులకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతి కార్యదర్శి యూనిఫారం తో పాటు విధిగా ఐ.డి. కార్డును ధరించాలని ఆదేశించారు.



స్థానిక కార్పొరేటర్ వార్డులోని సమస్యలైన రోడ్లు, కాలువలు, బృందావనం పార్కును ఆధునీకరించాలని, వార్డులో 123 నెంబర్ సచివాలయాన్ని గాంధీ నగర్ లో వార్డు ఆఫీసుకు తరలించాలని, వార్డులో నిరుపయోగంగా వున్న భవనంలో ఇవిఎంలు ఉన్నాయని, వాటిని తొలగించి ఆ భవనంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వివరించారు. వాటికి స్పందిస్తూ కొన్ని పనులు వివిధ టెండర్ దశలో ఉన్నాయని, తెలిపిన ప్రతి పని పరిశీలించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, ఎసిపి వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి డాక్టర్ బొడ్డేపల్లి రఘు చేస్తున్న సేవలు ప్రశంసనీయం

**- మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): జన్మదిన వేడుకలు అర్భటలు లేకుండా సేవా దృక్పథం తో నిర్వహించు కుంటున్న బొడ్డేపల్లి రఘు అభినందనీయుడని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయ్ ప్రసాద్ కొనియాడారు. జనసేన పార్టీ స్టేట్ డాక్టర్స్ సెల్ చైర్మన్, సురక్ష హాస్పిటల్స్ అధినేత బొడ్డెపల్లి రఘు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిరంజీవి, పవన్ కళ్యాణ్ మెగా ఫ్యామిలీ, బొగ్గు శ్రీను మిత్రమండలి, డాక్టర్ బొడ్డేపల్లి రఘు యువసేన ఆధ్వర్యంలో నగరంలో బెస్ట్ వెస్టన్ హెూటల్లో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గంటా శ్రీనివాసరావు, మళ్ళా విజయ్ ప్రసాద్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కేక్ కట్ చేయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం వారు మాట్లాడుతూ బొడ్డేపల్లి రఘు సమాజానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. కోవిడ్ సమయంలో సురక్ష హాస్పిటల్స్ ద్వారా ఎంతో మంది నిరుపేదల ప్రాణాలు కాపాడిన వ్యక్తి డాక్టర్ బొడ్డేపల్లి రఘు అని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో బొగ్గు శీను మిత్రమండలి వ్యవస్థాపకుడు బొగ్గు శ్రీను, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, పసుపులేటి ఉషాకిరణ్ తోపాటు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు వీరా మహిళలు పాల్గొన్నారు.



*డాక్టర్ బొడ్డేపల్లి రఘు పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ శంకర్, జర్నలిస్ట్ సంఘం నాయకుడు గంట్ల శీను బాబు తదితరులు.*



*జనసేన నాయకుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నమాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, కాపు నాయకులు తోట రాజీవ్ తదితరులు.*

# ఏపీ సర్కార్ ఉత్తర్వులు

విజయవాడ: పులివెందుల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 8 మండలాలతో పులివెందుల రెవెన్యూ డివిజన్గా ఏర్పాటైంది. సింహాద్రిపురం, లింగాల, తొండూరు, పులివెందుల, వేముల, వేంపల్లి, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాలతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com